
పెద్దపల్లిరూరల్: బతుకమ్మ పేర్చుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి


కమాన్‌పూర్: శ్రీనగర్‌కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


జ్యోతినగర్: బతుకమ్మతో చిన్నారి


కాల్వశ్రీరాంపూర్‌లో..


ఎలిగేడు: ధూళికట్ట గాయత్రి పాఠశాలలో..


పెద్దపల్లిరూరల్: ట్రినిటి డిగ్రీ కళాశాలలో..


ధర్మారం: సాధన డిగ్రీ కళాశాలలో..


పెద్దపల్లిలో బతుకమ్మతో చిన్నారి

ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ

పెద్దపల్లి జిల్లాలో శనివారం ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ ఆడారు. తంగేడు, గుమ్మడి, గునుగు, బంతి పూలతో బతుకమ్మ పేర్చి, పసుపు గౌరమ్మలతో అలంకరించి బతుకమ్మ ఆడారు. - సాక్షి నెట్‌వర్క్


మంథని: హనుమాన్‌నగర్‌లో..


రామగిరి: కల్వచర్ల గోకుల్‌నగర్‌లో..


ఫెర్టిలైజర్‌సిటీ: ఎంగిలిపూల బతుకమ్మతో చిన్నారులు


ఓదెల: కొలనూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


జూలపల్లి: మండల కేంద్రంలో..


పెద్దపల్లిరూరల్: గాయత్రీలో బతుకమ్మ వేడుకలు

క్లుప్తంగా

నిమజ్జనానికి ఏర్పాట్లు


ఏర్పాట్లు పరిశీలిస్తున్న అధికారి

సుల్తానాబాద్: ఎంగిలిపూల బతుకమ్మ నిమజ్జనం చేసేందుకు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్ ఏర్పాట్లను శనివారం పరిశీలించారు. మహిళలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు మున్సిపల్ కార్మికులతో శుభ్రం చేయించడమే కాకుండా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. చైర్‌పర్సన్ ముత్యం సునీత, కౌన్సిలర్ వరప్రదీప్ ఉన్నారు.

ఇంటింటా బీఆర్‌ఎస్ ప్రచారం


ఓట్లు అభ్యర్థిస్తున్న నాయకులు

జూలపల్లి: సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధి చేశారని ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు కొంజెర్ల వెంకటయ్య అన్నారు. మండలంలోని పెద్దాపూర్‌లో శనివారం బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పల్లె గంగయ్య, గడ్డమీది శ్రీనివాస్, వెంకటేశం, కొండపల్లి కృష్ణమూర్తి, తొగరు శ్రీనివాస్, లచ్చయ్య, అంజయ్య, జెల్ల శేఖర్ పాల్గొన్నారు.

'గుణసుందరికథ' డైరెక్టర్‌కు సన్మానం


డైరెక్టర్‌ను సన్మానిస్తున్న మిత్రులు

కోల్‌సిటీ: గోదావరిఖనికి చెందిన సినిమా డైరెక్టర్ ఓం ప్రకాశ్ మార్తను శనివారం అతనితో హైస్కూల్‌లో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఆయన దర్శకత్వం వహించి తీసిన ×గుణసుందరి కథ× సినిమా ఇటీవల విడుదలలైం. ఈ సినిమా స్థానిక శ్రీనివాస థియేటర్‌లో ప్రదర్శిస్తుండగా, మిత్రులతో వీక్షించడానికి శనివారం థియేటర్‌కు డైరెక్టర్ వచ్చారు. మిత్రులు అందుగుల రాజేశం, కానుగంటి శ్రీనివాస్, మంథని శ్రీనివాస్, వడ్డెపల్లి దినేశ్, కనుకయ్య, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు ఆయనను

జిల్లాస్థాయి కరాటే పోటీలకు ఎంపిక


ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

రామగుండం: ఎస్‌జీఎఫ్ అండర్-14, అండర్-17 కరాటే పోటీల్లో పట్టణానికి చెందిన విక్టరీ షోటోకాన్ కరాటే సంస్థ విద్యార్థులు జిల్లాస్థాయికి ఎంపికైనట్లు సంస్థ వ్యవస్థాపకుడు వడ్డెపల్లి సురేశ్ శనివారం తెలిపారు. ఇందులో ఎ.శ్రీవల్లి, ఆర్.అద్వైత్, ఎస్.హర్షవర్ధన్, కె.ద్విజేశ్, ప్రణయ్‌కుమార్, కె.చరణ్‌తేజ్, కె.సాత్విక, సుష్మ, అవినాశ్, శ్రీనివాస్ ఉన్నారని పేర్కొన్నారు. వీరిని కరాటే మాస్టర్లు మల్లికార్జున్‌గౌడ్, శంకర్, సురేశ్, చంద్రశేఖర్, రాము, ఓర్సు లక్ష్మణ్ అభినందించారు.


మహిళలకు కోలలు పంపిణీ

పాలకుర్తి: మండల కేంద్రంలో మహిళలకు బతుకమ్మ పండుగ సందర్భంగా శనివారం గ్రామ సర్పంచ్ దుర్గం జగన్ కోలలు పంపిణీ చేశారు. గ్రామంలోని మొత్తం 600 మంది మహిళలకు సర్పంచ్ కోలలు అందజే శారు.

డీజే బాక్సులు అందజేత

మండలంలోని కన్నాల గ్రామంలో ఎస్సీకాలనీ మహిళలకు శనివారం బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు డీజే బాక్సులు అందజేశారు.

గుండెగుండెకూ గులాబీజెండా


అవగాహన కల్పిస్తున్న నాయకులు

కమాన్‌పూర్: మండలంలోని గొల్లపల్లెలో గుండెగుండెకూ గులాబీ జెండా కార్యక్రమాన్ని బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో చేపట్టారు. బీఆర్‌ఎస్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై బీఆర్‌ఎస్ నాయకులు శనివారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఇనగంటి రామారావు, బొమ్మగాని అనిల్, దామెర సంపత్, చిగురు భూమయ్య, కొమురయ్య పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా బీఆర్‌ఎస్

సుల్తానాబాద్‌రూరల్: నిరుపేదలకు అండగా బీఆర్‌ఎస్ ఉంటుందని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. సుల్తానాబాద్ మండలం మంచిరామి, తొగర్రాయి, కదంబాపూర్, గట్టెపల్లి గ్రామాల్లో శనివారం ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ చేపట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూ ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. అన్నివర్గాల ప్రజలకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ పాల రామారావు, ఎంపీపీ బాలాజీరావు, పీఏసీఎస్ చైర్మన్ కోట వీణ, వైస్‌ఎంపీపీ స్వప్న ఉన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామానికి చెందిన పలువురు నాయకులు శనివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. నాయకులు ఉప్పరి రవీందర్, మహేందర్, రహీం, శేఖర్, సతీశ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.


ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

గడపగడపకూ కాంగ్రెస్ ప్రచారం

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ 15వ డివిజన్ రాజీవ్‌నగర్ తండా ఏరియాలో శనివారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పార్టీ పెద్దపల్లి జిల్లా వైస్ ప్రెసిడెంట్ మారెల్లి రాజిరెడ్డి , డివిజన్ అధ్యక్షుడు సారయ్య నాయక్, కాలనీ పట్టణ అధ్యక్షుడు రాజేశ్, రాజు, సురేశ్, సారయ్య, రాకేశ్, రాంజీ, అక్బర్, శ్రీనివాస్, సతీశ్ పాల్గొన్నారు.

రామగిరి మండలంలో..

రామగిరి: మండలంలోని పన్నూర్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గడపగడపకూ కాంగ్రెస్ పథకాల గురించి వివరిస్తూ గ్యారెంటీ కార్డులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యేగా శ్రీధర్‌బాబును గెలిపించాలని కోరారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, ఎంపీటీసీ చిందం మహేశ్, ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్, ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడు ఉడుత శంకర్, నాయకులు సిద్ధం రాంనారాయణ, తాటి సతీశ్, సిద్ధం మురళీకృష్ణ పాల్గొన్నారు.

మక్కాన్‌సింగ్‌ను గెలిపించాలి

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ శనివారం ఖాజీపల్లిలో దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రామగుండం నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్‌ను గెలిపించాలని కోరారు. అనిల్, పాతపల్లి మల్లయ్య, ఆడెపు రవి, జ్యోతి, అభిషేక్ యాదవ్, ఇమ్రాన్, వంశీ పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న నాయకులు

కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలపై ప్రచారం

పాలకుర్తి: మండలంలోని కన్నాలలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీ పథకాలపై పార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ గౌసియా బేగం ఆధ్వర్యంలో శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాధ, లక్ష్మి, ఇందిర, షబానా, రాణి, కన్నం లక్ష్మి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦చెక్కు అందజేత

సుల్తానాబాద్: సుల్తానాబాద్‌కు చెందిన జ్యోతి అనే ఉపాధ్యాయురాలి కుటుంబ సభ్యులకు రూ.లక్ష విలువ చెక్కును ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆగస్టు22న జ్యోతి మృతి చెందింది. కాగా ఆమె పీఆర్‌టీయూటీఎస్‌లో సభ్యత్వం తీసుకున్నందుకు ఈ నగదు అందజేస్తున్నట్లు వారు తెలిపారు.

✦కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు

సుల్తానాబాద్: పట్టణంలోని పూసాల 41వ వార్డులో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్నిరకాల అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి మళ్లీ పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ముత్యం రమేశ్ కౌన్సిలర్లు గుర్రాల శ్రీనివాస్, కూకట్ల గోపి, పసెడ్ల మమత, సంపత్, తిరుపతి, పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతి, నాయకులు పసెడ్ల సంపత్, తిప్పారపు దయాకర్, ఆరెపల్లి రాకేశ్ ఉన్నారు.

✦అధికార పార్టీకి గుణపాఠం తప్పదు

కమాన్‌పూర్: రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజల చేతిలో తగిన గుణపాఠం తప్పదని కాంగ్రెస్ మండల అధక్షుడు వైనాల రాజు అన్నారు. మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి మంచి ఆదరణ వస్తోందని, వచ్చే ఎన్నికల్లో శ్రీధర్‌బాబు భారీ మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. విలేకరుల సమావేశంలో నాయకులు సత్యనారాయణ, రాజయ్య, అన్వర్, నర్సాగౌడ్, రఫీక్, ముస్తాక్, తిరుపతి, శేఖర్, రాయమల్లు పాల్గొన్నారు.

✦బీఎస్పీని ఆదరిస్తున్నారు

పెద్దపల్లిరూరల్: బడుగులు, వెనుకబడిన ప్రజలు బీఎస్పీని ఆదరిస్తున్నారని పార్టీ పెద్దపల్లి అభ్యర్థి దాసరి ఉష అన్నారు. మండలంలోని మూలసాలకు చెందిన పలువురు శనివారం బీఎస్పీలో చేరారు.

✦రైతు కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి

మంథని: మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధి నెల్లిపల్లిలో 10వతేదీన కటుకు అశోక్, సంగీత దంపతులు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన విషయం విదితమే. వారి కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని సామాజిక కార్యకర్త పులి రాజు కోరారు. శనివారం ఆయన ఆ కుటుంబాన్ని పరామర్శించారు.

✦కార్మికులకు దసరా అడ్వాన్స్ చెల్లించాలి

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థలోని పారిశుధ్య కార్మికులకు దసరా పండగ అడ్వాన్స్‌గా రూ.15వేలు చెల్లించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షు మద్దెల దినేశ్ డిమాండ్ చేశాడు. ప్రజారోగ్యం కోసం శ్రమించే పారిశుధ్య కార్మికులకు అడ్వాన్స్ చెల్లించడానికి పాలకవర్గంతోపాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు.

పార్టీలో చేరికలు బీజేపీ గెలుపునకు నిదర్శనం


పార్టీ కండువా కప్పుతున్న సునీల్‌రెడ్డి

మంథని: రోజురోజుకూ బీజేపీలో చేరికలే మంథనిలో పార్టీ గెలుపునకు నిదర్శమని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని మంథని, ముత్తారం, మల్హర్ మండలాలకు చెందిన సుమారు 300 మంది మహిళలు, యువత ఆయన సమక్షంలో పార్టీలో చేరారు. మంథనిలోని పార్టీ కార్యాలయంలో శనివారం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, జెడ్పీచైర్మన్ పుట్ట మధు పాలనపై నియోజకవర్గ ప్రజలు విరక్తి చెందారని సునీల్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో పార్టీ అసెంబ్లీ కన్వీనర్ మల్క మోహన్ రావు, జిల్లా అధికార ప్రతినిధి పోతర వేణి క్రాంతి కుమార్, పలు మండలాల అధ్యక్షులు వీరబోయిన రాజేందర్, పెయ్యల కుమార్, మండల ఇంచార్జ్ తోట మధుకర్, మండల ప్రధాన కార్యదర్శులు ఆరె ఓదెలు, అమ్ము శ్రీనివాస్ మహిళ మోర్చా మండల అధ్యక్షురాలు బోసెల్లి మౌనిక ఉన్నారు.

ఏటీఎంలో దొరికిన నగదు ఎస్సైకి అందజేత


నగదు అందజేస్తున్న గొడుగు శ్రీనివాస్

జ్యోతినగర్: ఏటీఎంలో లభించిన నగదును ఎస్సై సజీవన్‌కు అందించి నిజాయితీ చాటుకున్నాడు స్థానికుడు గొడుగు శ్రీనివాస్‌యాదవ్. మేడిపల్లి రోడ్డు అన్నపూర్ణకాలనిలోని ఎస్‌బీఐ ఏటీఎంలో ఎవరో డబ్బులు డ్రా చేసి తీసుకోకుండా వెళ్లిపోయారు. అయితే, తన అవసరాల కోసం ఆ ఏటీఎంలో డబ్బు డ్రా చేసేందుకు వెళ్లిన ట్రాక్టర్స్ ఓనర్స్, డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్‌కు ఏటీఎంలో రూ.8వేల నగదు కనిపించింది. ఆ సొమ్మును తన మిత్రుల ద్వారా ఎన్టీపీసీ ఎస్సై జీవన్‌కు అందజేశారు. ఎస్సై ఆయనను అభినందించారు. డబ్బు తీసుకోకుండా వెళ్లిన వ్యక్తి తన వివరాలతో సంప్రదిస్తే తిరిగి అప్పగిస్తామని చెప్పారు.

టీఎస్‌పీఎస్సీని రద్దు చేయాలి



మాట్లాడుతున్న రాజన్న

గోదావరిఖని: టీఎస్‌పీఎస్సీని రద్దు చేసి దానిస్థానంలో కొత్త బోర్డు ఏర్పాటు ఏయాలని సీపీఐ(ఎంఎల్)న్యూడెమక్రసీ జిల్లా కార్యదర్శి కె.రాజన్న డిమాండ్ చేశారు. పరీక్ష ఫలితాల లీకేజీలు, విక్రయాల వ్యవహరంతో నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కమిషన్ చట్టంలో పేర్కొన్న నిబంధనల ప్రకారం కొత్త సభ్యులను నియమించాలని కోరారు. కమిషన్‌ను సంపూర్ణంగా ప్రక్షాళన చేయాలని ఆయన అన్నారు. డీఎస్సీ పోస్టుల సంఖ్యను సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన విధంగా 13,500కు పెంచాలని డిమాండ్‌చేశారు. సమావేశంలో నాయకులు ఇ.నరేశ్, చిలుక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

'సోనియమ్మ రుణం తీర్చుకుందాం'

కాల్వశ్రీరాంపూర్: కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటేసి ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకుందామని పార్టీ పెద్దపల్లి అసెంబ్లీ అభ్యర్థి విజయ రమణారావు కోరారు. మండలంలోని అంకంపల్లి, ఆశన్నపల్లి, బీమారంపల్లి, పాతమడిపెల్లి, మడిపెల్లి కాలనీ గ్రామాల్లో శనివారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో పలువురు యువకులు కాంగ్రెస్‌లో చేరారు. మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు సఫీరోద్దిన్, కలీమొద్దీన్, మాజీ సర్పంచులు మాదాసు సతీశ్, తులా మనోహర్‌రావు, జావేద్, పీఏసీఎస్ డైరెక్టర్ కొత్తూరి మొగిలి, పెద్దపల్లి వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, ఉప సర్పంచు సతీశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

ఓదెల: మండలంలోని ఓదెల, మడక గ్రామాల నుంచి ఆయా పార్టీల నాయకులు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్‌లో చేరారు. ఓదెల గ్రామం నుంచి ఒల్లాల సమ్మయ్యగౌడ్, మాచర్ల కొమురయ్యగౌడ్, మినుగు చంద్రయ్య, మంద కుమారస్వామి, మంద సంపత్, ససెడ్ల సంపత్, గోసిక శ్రీనివాస్, తూడి నర్సయ్య, తూడి రాజయ్య, కత్తి శ్రీనివాస్‌తోపాటు పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు.


ఇంటింటి ప్రచారంలో విజయరమణారావు

ప్రవల్లికది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే

మంథని: గ్రూప్-2 పరీక్ష వాయిదా వేయడంతో తీవ్ర మనస్థాపానికి గురై వరంగల్ జిల్లాకు చెందిన ప్రవల్లిక ఆత్మహత్య చేసుకుందని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని బీజేపీ పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి అన్నారు. మంథని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని ఆరోపించారు. ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి రాష్ట్ర ప్రజలను మోసం చేశారన్నారు. ఆత్మహత్య చేసుకున్న ప్రవల్లిక కుటుంబానికి ప్రభుత్వపరంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీ పట్టణ ఇన్‌చార్జి సబ్బని సంతోష్, శక్తి కేంద్రాల ఇన్‌చార్జి చిలువేరు సతీశ్, దళితమోర్చా మండల అధ్యక్షుడు బూడిద రాజు, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు బోసిల్లి మౌనిక, బోయిని నారాయణ, మధూకర్‌రెడ్డి ఉన్నారు.

ప్రవళిక బలవన్మరణంపై నిరసన ర్యాలీ

చౌరస్తాలో కొవ్వొత్తుల ప్రదర్శన

ధర్మారం: టీఎస్‌పీఎస్సీ అవినీతి, అసమర్థత కారణంగా గ్రూప్2, డీఎస్సీ విద్యార్థిని మర్రి ప్రవల్లిక బలవన్మరణానికి సంఘీభావంగా ధర్మారం మండల కేంద్రంలో శనివారం సాయంత్రం నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. బీఎస్పీ ధర్మపురి నియోజకవర్గ అభ్యర్థి నక్క విజయ్‌కుమార్ మాట్లాడుతూ పరీక్షల వాయిదా కారణంగా నష్టపోయిన నిరుద్యోగులకు ఒక్కొక్కరికి రూ.3లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జి కుశపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బచ్చల స్వామి, ప్రధాన కార్యదర్శి నక్క గంగాధర్, కోశాధికారి దీకొండ రాజు, ధర్మారం, వెల్గటూర్, గొల్లపెల్లి, ఎండపల్లి మండలాల బీఎస్పీ అధ్యక్షులు గొడుగు అనిల్, కల్లెపెల్లి తిరుపతి, తడగొండ కార్తీక్, బచ్చల స్వామి, నాయకులు పాల్గొన్నారు.


ధర్మారంలో కొవ్వొత్తుల ర్యాలీ

ప్రవల్లిక కుటుంబాన్ని ఆదుకోవాలి

పెద్దపల్లిరూరల్: ప్రవల్లిక కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, ప్రజాపంథా జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక బస్టాండ్ వద్ద శనివారం తెలిపారు. నాయకులు అశోక్, సత్యనారాయణరెడ్డి, వెంకన్న, అశోక్, ఉదయ్, సదానందం, లెనిన్, శంకరయ్య, చంద్రయ్య, రమేశ్ పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

ధర్మారం: బొట్లవనపర్తి గ్రామ శివారులోని పేకాటస్థావరంపై శుక్రవారం రాత్రి దాడిచేసినట్లు ఎస్సై సత్యనారాయణ శనివారం తెలిపారు. తమకు అందిన సమాచారంతో గ్రామ శివారులోని పొలాల్లోని షెడ్డుపై దాడి చేయగా ఐదుగురు పేకాట ఆడుతూ కనిపించారన్నారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకుని రూ.13,820 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వివరించారు.